**శ్రీపతి గాడికేం పోయ్యే**

కాలమమ్మా ఈవయసులో పీడిమొహానికి పెళ్ళేమిటి?"

"అసలే రోగిష్టిపోడు. కూచున్న దగ్గర్నుండి లేవలేడు.":

"అయినా ఆ మగ బుద్ధులెలా పోతాయి వదినా."

"చచ్చే మగాడైనా చక్కని చిన్న దంటే లేచి కూచుంటాడు."

అన్నట్టు, ఆ అమ్మాయి చాలా అంద గత్తెట "

"అందుకే అంత తెగించాడు."

"అమ్మాయి కేమో నిండా పాతికేళ్ళు కూడా వుండవట. ఈ ముసలి పీనుగ సరైనా వయసులో పెళ్లాడి వుంటే - ఆ వయసు కూతురే వుండేదట."

అమ్మాయి తల్లిదండ్రులు ఎంతపేద వాళ్ళు కాకపోతే వీడికి తగల పెడతారు."

"కలికాలం వదినా కలికాలం,"

అంటూ అమ్మలక్కలు శాపనార్థాలిచ్చు కుంటూ పేచారు.

శ్రీపతిరావు వయసుడు మించిన వృద్ధుడిలాగ, సన్నగా, నీరసంగా వుంటాడు.


"ఏమండోయ్, మీ వాడెంత పని చేశాడో చూశారా?" పైకప్పు లేచిపోయే ట్టు అరుచు కుంటూ లోపలి కొచ్చింది అవధాని భార్య కాంతం.

ఏం కొంప మునిగిందే, ఆదివారం పూటయినా కాస్త తృప్తిగా రెస్టు తీసుకో నివ్వవు." అన్నాడు అవధాని పిసుగు నటిస్తూ, అమ్మ లక్కల సంభాషణలే విననట్టు."

"ఇంకా ఏం కొంపలు మునగాలండీ అభం శుభం తెలియని కన్నెపిల్లని మీ శ్రీపతి పెళ్ళి చేసుకున్నాడండీ. మీ మగా ళ్ళంతా దుర్మార్గులండీ, మీకు హృద యాలు లేవు."

"మగాళ్ళంతా అని ఎందుకంటావే, మీ నాన్న మీ అన్నలు మగాళ్లు కాదా? తప్పులు చేయడం మానవ నైజం"

"అబ్బా తెగ చెప్పారు నీతులు,



ఎంతైనా పోనిచ్చారు కాదు మగబుద్ధులు" అంటూ మూతి విరుచుకుంటూ లోపల కెళ్ళింది కాంతం.

తన జీవితం ప్రారంభంలో నే ప్రేమలో పడ్డాడు. వచ్చిన జీవితాన్ని పాడు చేసుకున్నాడు శ్రీపతిరావు. జీవిత చరమ దశలో పెళ్ళి చేసుకున్నాడు. ఎందుకు చేసుకున్నట్టు? ఎవరి నుద్ధరించ డానికి చేసుకున్నట్టు? అర్థంకాక తలపట్టు కున్నాడు అవధాని.

ఇంకా పొరల తెరలు విడి పోలేదు, విస్మయానికి స్వాగతం పలక లేదు.

"సుమతి మీ ఫ్రెండ్ దాన్ని వదిలేసి ముందే పోయాడటండీ." అంది కాంతం గొప్ప హడావిడి చేస్తూ.

"అసలేం జరిగిందే?". అడిగాడు అవధాని నిద్రలేచే ఓపిక లేక.


"ఆ పిల్ల పసుపు తగిలి పదారో రోజు తిరక్కు ముందే పోయాడటండీ!"

"ఎవరే?"

"ఇంకెవరు, మీ ఫ్రెండ్ శ్రీపతి చచ్చిపోయాడటండీ."

"ఆ," అంటూ లేచి కూర్చున్నాడు అవధాని, నిద్రమత్తు వదిలి పోయింది.

"ఏమనుకుంటున్నావ్?" అడిగాడు మళ్ళీ అవధాని.



# పరిష్కారం

యస్సార్ తురగా

"రాత్రి గుండెపోటొచ్చి పోయాడని కాలనీ వాళ్ళంతా వెళ్తున్నారండీ!"

"అయ్యో!" అంటూ గబగబా లేచి షర్టు వేసుకున్నాడు ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. వెంటనే బయట పడ్డాడు

శ్రీపతి యింటిదగ్గర జనం మూగున్నారు అవధాని హృదయం కలుక్కుమంది శ్రీపతి నిర్జీవంగా నిశ్చలంగా పడి ఉన్నాడు. ఆ దృశ్యం బండరాతినైనా కరిగించేలాగుంది అతని భౌతిక కాయం పక్క భార్య కూచొని వుంది. తనకివేం పట్టవు అన్నట్టు ఆమె ఒడిలో బాబు ఆడుకుంటున్నాడు.

శ్రీపతి భార్య మొహంలో బాధ, వ్యధ వ్యక్తమవుతోంది. ఆమె పెడబొబ్బలు పెట్టి ఏడవడం లేదు, కానీ కన్నీరు ధారాపాతంగా కారుతున్నాయి.

"బిడ్డా నీకు శానఅన్యాయం జరిగింది. ఓర్దా బద్మాష్ నిన్ను యిప్పుడెందుకు పెళ్ళి సేసుక్కుండో." అంటు ఓ వృద్ధురాలు బాధగా శ్రీపతి భార్యను కావలించుకొంది

"అవును పసిదాని జీవితంలో నిప్పులు పోశాడు," అని వంత కలిపారు మిగతా అమ్మలక్కలు.

"మీరు ఆయన్ని అర్థం చేసుకోలేక కొందర పడుతున్నారు. ఆయన నా పాలిట దేవుడు" ఘొల్లుమంది శ్రీపతి భార్య సుమతి.

ఆమె హృదయంలో అగ్ని పర్వతం బద్దలైంది. దుఃఖాన్ని అదుపులో పెట్టుకోలేక భోరుమని ఏడ్చింది.

శ్రీపతి ఈ వయసులో పెళ్ళి చేసుకున్నాడు అంటే ఇందులో ఏదో తిరకాసున్నట్టు అనుమాన పడ్డాడు అవధాని.

"అమ్మా నువ్వు బాధపడకు, నీకు అండగా మేమంతా ఉన్నాం"

ధైర్యమిచ్చాడు అవధాని

కాలనీలోని వాళ్ళంతా పోగయ్యారు. శ్రీపతి శవ సంస్కారం జరిపించారు. అందరు ఎవరిళ్ళకువాళ్ళు వెళ్ళిపోయారు. అవధానిమాత్రం మిగిలి పోయాడు. అతని మనస్సంతా శ్రీపతి వివాహం గురించి తెలుసుకోవాలని తహతహలాడుతూవుంది.


* * *

సాయంత్రమంతా ఎక్కడెక్కడో తిరగడం ఎక్కడో కాస్త ఏదైనా తినేయడం, పడుకోవడానికి మాత్రం యింటికి చేరడం అలవాటు, ఆరోజు టాంక్‌బండ్ మీద బాగా పొద్దు పోయే దాకా తిరిగాడు. చివరకు కాళ్ళు పీకి ఒక బెంచిమీద కూలబడ్డాడు. నీటిమీద నుంచి వచ్చే చల్లగాలి అతని మనసుని ఉల్లాస పరిచింది. ఏవేవో ఆలోచనలు అతని హృదిలో అలలలలుగా మెదిలాయి. అతన్ని ముంచెత్తాయి. "దబ్" మని శబ్దమైంది. శ్రీపతి గుండె ఝల్లుమంది. ఎవరో స్త్రీ నీళ్ళలో దూకింది. గబగబా లేచివెళ్ళి చూశాడు. ఆమె నీటిలో మునుగుతూ తేలుతూ వుంది. ఆమె ఆరాటం నీటితో పోరాటం కళ్లారా చూశాడు.

"రక్షించండి, రక్షించండి." అరిచాడు శ్రీపతి భూమి దద్దరిల్లేటట్టు. తనకు ఆమెను రక్షించే శక్తిలేదు కాబట్టి.

జనం క్షణంలో చేరారు.

ఈత తెలిసిన యువకులు నీళ్ళలో దూకారు. అంతా గాలించారు. యువతిని వెదికి పట్టుకున్నారు. ఆమెను ప్రాణాలతో పైకి తీసుకొచ్చారు. కానీ ఆమె



స్పృహలో మాత్రం లేదు.

ఇంకా మనుష్యుల్లో మానవత బతికే వుందని మురిసిపోయాడు శ్రీపతి. ఆమెను గబగబా ఒక ఆటోలో వేసుకొని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చాడు

ఆమెకు సగం రాత్రిలోగానీ స్పృహ రాలేదు.

శ్రీపతి ఆమెను ఆ టైంలో నానా రకాల ప్రశ్నలు వేసి విసిగించలేదు. ఆమెకు పూర్తిగా విశ్రాంతి నివ్వడమే అతని ఉద్దేశం.

పూర్తిగా తెల్లారి పోయింది. ఆమె బాగా కోలుకుంది.

"అమ్మా, అంత పనెందుకు చేశారు?" అన్నాడు శ్రీపతి మెల్లిగా ఆమెను మాటల్లోకి దించే ఉద్దేశంతో.

"నన్ను కాపాడి మీరేదో నాకు మేలు చేశాననుకుంటున్నారు. వాస్తవానికి మీరు నాకు అపకారం చేశారు." అంది నిర్మొహమాటంగా నిర్భయంగా.

ఆమె కళ్లలో నీరు తిరగడం శ్రీపతి గమనించక పోలేదు.

"సమస్యలనేవి మానవ జీవితాల్లో భాగం. ప్రతి సమస్యకు పరిష్కారం లేకపోలేదు."

"కానీ, నా సమస్యకు పరిష్కారం లేదు. ఒకవేళ ఉంటే అది చావే." అంది ఏడుస్తూ.

"మీరు అలా అనకండి, మీకు తండ్రి లాంటివాడ్ని. మీ సమస్యకు నేనేమైనా పరిష్కారం చూపగలనేమో నాకొక అవకాశం యివ్వండి."

"నాసమస్య ఒక సగటు స్త్రీ సమస్యే, మీరు చేయగలిగింది ఏమైనా ఉంటుందని నేను అనుకోను." అంది నిర్లక్ష్యంగా.

"పోనీ మీవాళ్లెవరైనా ఉంటే చెప్పండి వాళ్లదగ్గర దిగబెడతా"

"మీ కా శ్రమక్కర్లేదు, మావాళ్లెవరైనా ఉంటే ఆత్మహత్యకు పాలు పడాల్సిన అవసర మేముంటుంది?"

ఆమెను ఆస్పత్రిలోంచి డిశ్చార్జి చేశారు. శ్రీపతి ఆమెను వదిలి వెళ్లలేదు

"నా దారిన నన్ను వెళ్ళనివ్వండి మీరెందుకు కష్టాల్ని కొని తెచ్చుకుంటారు?" అంది.

"ఆ కష్టాలేమిటో కాస్త చెప్పండి

పరిష్కార మేమిటో ఆలోచిద్దాం."

"అంత సులభమేమీ కాదు."

"మీరలా ఎందుకనుకుంటున్నారో నాకర్థం కావడంలేదు. మీరు అసలు విషయాన్ని చెబితే చట్టబద్ధంగానే పరిష్కరిద్దాం."

"నా సమస్యకు, చట్టం, సమాజం, సాక్షులతో ప్రమేయం లేదు. కేవలం హృదయాలకు మాత్రమే పరిమితం."

"పోనీ ఆ విషయమే చెప్పండి." అన్నాడు శ్రీపతి బలవంతం చేస్తూ.

"నా పేరు సుమతి, మాది విజయనగరం. నన్నొక యువకుడు ప్రేమించాడు, ప్రేమించినట్టు నటించాడు, నమ్మించాడు. మా తల్లిదండ్రులకు దూరం చేసి మోసం చేశాడు." ఆమె కంఠం పెగల్లేదు, రుద్ధమైంది. కళ్ళల్లో నీరు తిరిగింది.

జాలిగా శ్రీపతి ఆమె మొహంలోకి చూశాడు–నీది ప్రేమ కథేనా? అన్నట్టు.

"నన్ను తీసుకొచ్చి హైదరాబాద్‌లో కాపురం పెట్టాడు. నగా నట్రా ఉన్నంత కాలం హాయిగానే కాలం గడిచింది. అవి అయిపోయేసరికి నన్ను వేశ్యా వృత్తిలోకి దించాలని ప్రయత్నించాడు. ఒక కష్టమర్ని కూడా ఒక రోజు తెచ్చాడు. నేను నిరాకరించాను. నన్ను బెదిరించాడు, హింసించాడు. నా నిర్ణయం మార్చుకోలేదు. నన్నొదిలి అతనెటో పారిపోయాడు. నేను ఒంటరిగా మిగిలిపోయాను. అందరికళ్ళూ నా మీదే, అవకాశం దొరికితే నన్ను రేప్ చేయాలని కొందరు, నయానో భయానో లొంగదీసుకోవాలని మరికొందరు ప్రయత్నించారు. నాకు తిండి లేదు మాట సహాయం కూడా లేదు. ఆ పరిస్థితుల్లో నేనేం చెయ్యాలో చెప్పండి." అడిగింది సుమతి అరచినట్టు.

శ్రీపతి దగ్గర జవాబు సిద్ధంగాలేదు.

"తిండికోసం మానాన్ని పోగొట్టుకొని అనుక్షణం చావడమా? లేక ఒకేసారి చావడమా చెప్పండి. పైగా నేను వట్టి దాన్ని కాదు, నా కడుపులో పాప పెరుగుతూ వుంది." అంటూ వలవల ఏడ్చింది.

"మీ కాళ్ళమీద మీరు నిలబడగలిగితే మీ సమస్యకు పరిష్కారం దొరికినట్టే."

ఆశగా తలెత్తి శ్రీపతి మొహంలోకి చూసింది సుమతి.

"నేనొక ప్రభుత్వోద్యోగిని. వయసులో మీ తండ్రిలాంటి వాడిని, నన్ను నమ్మండి, నేను చెప్పినట్టు వినండి."

"మరి నన్నేం చేయమంటారు?"

"ఈ సమాజంలో ఒంటరి స్త్రీకి రక్షణ లేదు. పైగా మీరు గర్భవతి. మీకు చట్టపరమైన, సామాజిక పరమైన రక్షణ కావాలి."

"అంటే?" అడిగింది ఆత్రుతగా.


"మిమ్మల్ని నేను చట్టబద్ధంగా పెళ్ళాడుతాను."

"ఆఁ" అరిచింది కోపంగా.

"కోప్పడకండి, వాస్తవ దృష్టితో ఆలోచించండి. లోకం దృష్టిలో చట్టం దృష్టిలో మనం భార్యాభర్తలం నిజ జీవితంలో తండ్రి కూతుళ్ళలాంటి వాళ్ళం."

"పెళ్ళి కాకుండా...." నసిగింది సుమతి.

"లాభం లేదు, మీకు రక్షణ కల్పించ




లేను. పైగా చట్ట రీత్యా నా పరంగా సంక్రమించే బెనిఫిట్స్ పొందలేరు. నేను గుండె జబ్బు మనిషిని, ఏక్షణంలో నైనా చానికి బత్రై పోవచ్చు. ఈ చివరి దశలో నైనా మీ సేవలు పొందే భాగ్యం కల్పించండి నా అన్న వారెవరూ నాకు లేరు." అన్నాడు హృదయం ద్రవించేలాగ,

సుమతి మనసు మెత్తగిలింది. జాలిగా అతనికేసి చూసింది. మీరు నా అండతో మీ కాళ్ళమీద నిలబడేటట్టు చేశాక, ఎవరైనా సహృదయుడయిన యువకుడు తారస పడితే, అతన్ని పెళ్ళాడి మీ జీవితంలో పూళ్ళే వసంతాలు...."

"అక్కర్లేదు, మీకన్న దే. నాకు సహృదయులు దొరకరు. నేను కోరేదల్లా మీ ఆరోగ్యం. నాకు శారీరక సుఖాల మీద వాంఛ లేదు, చచ్చి పోయింది. మీకు సేవ చేయగలిగితే అంతే చాలు." అంది దృఢ చిత్తంతో.

శ్రీపతి రావు సుమతిని చట్ట, సమ్మతంగా పెళ్ళి చేసుకున్నాడు. ఆమె మెడలో తాళి కట్టాడు. ఇప్పుడు వాళ్ళు చట్ట పరంగా దంపతులు.

* * *

శ్రీపతి రావు దివంగతుడయ్యాక సుమతి లక్షాధికారిణేకాదు- ఉద్యోగస్థురాలు కూడా అయ్యింది.

శ్రీపతి రాసిన వీలునామా ప్రకారం అతనికి ఉద్యోగరీత్యా, జీవితభీమాద్వారా యింకా ఇతరత్రా చెందవలసిన ఆర్థిక ప్రతిఫలాలు (ఫైనాన్షియల్ బెనిఫిట్స్.) సుమతికి చెందాయి. శ్రీపతి ఉద్యోగం చేస్తూ పోయాడు కాబట్టి మానవతా విలువల దృష్ట్యా (కంపాషనేట్ గ్రౌండ్స్) సుమతికి గుమాస్తా ఉద్యోగం కూడా దొరికింది.

సుమతి జీవితానికొక పరిష్కారం దొరికింది

శ్రీపతి ఆత్మకు శాంతి చేకూరింది.

విషయమంతా తెలిశాక అవధానికి తన భార్య సద్బుద్ధి కొచ్చింది. ఆమె శ్రీపతి మీద చెప్పి ఆరోపణకు నవ్వొచ్చింది